క్లుప్తంగా

అక్షింతలతో ఊరేగింపు



ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

రొళ్ల: అయోధ్యలో శ్రీరామ మందిరం నిర్మాణంలో భాగంగా వచ్చే నెల 22న శ్రీరాముని విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం చేయనున్న నేపథ్యంలో అయోధ్య నుంచి తీసుకొచ్చిన అక్షింతలతో ఊరేగింపు నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలో విశ్వ హిందూ ధర్మ రక్షణ సమితి సభ్యుల (శ్రీరామ సేన) ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహించారు. అంతకు ముందు పట్టణంలోని వివిధ ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

రొళ్ల: గ్రామాల్లో మహిళల ఆర్థిక పురోగతి సాధన కోసం యానిమేటర్లు ప్రత్యేక కృషి చేయాలని జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక లక్ష్మీనరసింహస్వామి కమ్యూనిటీ భవనం ఆవరణలో ఇన్‌చార్జ్ ఏసీ నాగరాజు అధ్యక్షతన ఐదు మండలాల యానిమేటర్లతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరాజు మాట్లాడుతూ పొదుపు సంఘాల అభివృద్ధి చేయడానికి యానిమేటర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఏపీఎంలు సురేష్, ముత్యాలప్ప, తిప్పన్న, రవి, ఎల్‌సీ లక్ష్మీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్‌కు మరమ్మతు చేయించండి

హిందూపురం అర్బన్: తూమకుంట ప్రజలకు తాగునీటిని అందించాలన్న ఉద్దేశంతో సుమారు 8 సంవత్సరాల క్రితం ఓ రసాయన పరిశ్రమ వారు గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. అది ఆరు నెలల క్రితం మరమ్మతులకు గురికావడంతో నీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం పంచాయతీ ఆధీనంలో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్‌ను మరమ్మతులు చేయించాలని తూమకుంట గ్రామస్తులు అంజినమ్మ, ఆదినారాయణ, నరసింహప్ప తదితరులు కోరారు.

మాజీ ఎంపీపీకి పరామర్శ



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

సోమందేపల్లి: అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీ అశోక్ తల్లి డీ.సీ. వరలక్ష్మిని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ సోమవారం పరామర్శించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ వెంకటరత్నం, మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య, సర్పంచ్ వేణు, నాయకులు శంకర్‌రెడ్డి, శ్రీరాములు బాబు, గంగాధర్ పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

పెనుకొండ రూరల్: మండల పరిధిలోని కొండంపల్లి సమీపంలో సోమవారం కర్ణాటక మద్యం తరలిస్తున్న కనగానపల్లి మండలం ముత్తువకుంట్లకు చెందిన చంద్ర, బాలేపాళ్యంకు చెందిన రామగోవిందును అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌ఐ రాజేష్ తెలిపారు.వారి వద్ద నుంచి 384 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. బైక్ కూడా సీజ్ చేశామన్నారు. న్యాయమూర్తి వారిని రిమాండ్‌కు ఆదేశించారన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

పెనుకొండ రూరల్: మండలంలోని మరువపల్లి సమీపంలో సోమవారం పేకాట ఆడుతున్న 13 మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌ఐ రాజేష్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.40 వేల నగదు స్వాధీనం చేసుకొని మూడు ద్విచక్ర వాహనాలు సీజ్ చేశామన్నారు.

క్రీడా పరికరాల పంపిణీ

అగళి: ఆడుదాం ఆంధ్రా పోటీల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మండలంలోని సచివాలయలకు క్రీడా పరికారాల కిట్లను సరఫరా చేసింది. ఏఓ శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని 11 సచివాలయాలకు క్రీడా పరికారాల కిట్లను అందించారు.

మాలలు సామాజిక ప్రగతి సాధించాలి



సినీ నటుడు శివరాంను సన్మానిస్తున్న దృశ్యం

పావగడ: మాలలు సామాజిక ప్రగతి సాధించాలని విద్య, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందాలని రాజ్య మాల సామాజిక వర్గ మహాసభ అధ్యక్షుడు, కన్నడ సినీ నటుడు కే శివరాం పిలుపునిచ్చారు. తాలూకాలోని శైలాపురంలో సోమవారం నిర్వహించిన వీర వనిత ఒణికె ఓబవ్వ జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడారు. ఏ రంగం లోనైనా అభివృద్ధి చెందాలంటే విద్యతో మాత్రం సాధ్యమన్నారు. బెంగుళూరు ఆర్‌సీ కళాశాల అధ్యాపకురాలు జయలక్ష్మమ్మ, బీఈఓ ఇంద్రాణమ్మ తదితరులు పాల్గొన్నారు.

బస్సుయాత్రకు జోరుగా ఏర్పాట్లు

- వైఎస్సార్ సర్కిల్‌లో సభా వేదిక



వైఎస్సార్ సర్కిల్‌లో సభావేదిక స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకులు అశోక్‌కుమార్

మడకశిర: మడకశిర పట్టణంలో ఈనెల 7న వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార బస్సుయాత్ర నిర్వహిస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే తిప్పేస్వామి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకులు పోకల అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో జోరుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా వారు సోమవారం పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్‌లో సభా వేదిక స్థలాన్ని పరిశీలించారు. వారు మాట్లాడుతూ సభా వేదికను విశాలంగా ఏర్పాటు చేయాలని కోరారు.

వైఎస్ జగన్‌తోనే సామాజిక న్యాయం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తోనే సామాజిక న్యాయం సాధ్యమని ఎమ్మెల్యే తిప్పేస్వామి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకులు పోకల అశోక్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ బంగ్లాలో సోమవారం పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. మడకశిరలో ఈనెల 7న జరిగే బస్సుయాత్రపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేస్తున్న సామాజిక న్యాయాన్ని ప్రజలకు తెలియజేయడానికే బస్సుయాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాతనే బీసీలకు గౌరవం పెరిగిందన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ,మైనార్టీలకు ప్రాధాన్యత దక్కిందని తెలిపారు. తోక కత్తరిస్తానని బీసీలను అవమానం చేసిన ఘనత చంద్రబాబుదని విమర్శించారు. ఎస్సీలుగా పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా? అని చంద్రబాబు ఎస్సీలను అవమానించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈనెల 7న మడకశిరలో జరిగే బస్సుయాత్రను అందరూ విజయవంతం చేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు పుట్టకామప్ప, ఎంపీపీ సత్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ మూర్తి, మాజీ ఎంపీపీ బజ్జప్ప పాల్గొన్నారు.

కులగణనపై నేడు ప్రత్యేక సమావేశం

పరిగి: కులగణనపై మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సరస్వతి ఓ ప్రకటనలో తెలిపారు.

రొద్దం: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలోని వైకేపీ సమావేశ భవనంలో మంగళవారం 11 గంటలకు కులగణనపై సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రాబర్ట్‌విల్సన్ తెలిపారు.

మడకశిర: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఉదయం 11 గంటలకు కులగణనపై సమావేశం ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు.

అగళి: స్థానిక మండల పరిషత్ కార్యలయంలో ఉదయం 10 గంటలకు కులగణన సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ రవిప్రసాద్ తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- చెట్టు పేరు చెప్పి కాయలు అమ్మేవారిని నమ్మొద్దు
- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దీపిక



హిందూపురం: వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్.దీపిక

హిందూపురం: అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజలకు సుభిక్ష పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలిచి ఆశీర్వించాలని హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్.దీపిక అన్నారు. మున్సిపాల్టీ పరిధిలోని 10వ వార్డు లక్ష్మీపురం–2లో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. 10వ వార్డులో డీబీటీ కింద రూ.18.22 కోట్లు లబ్ధిదారులకు అందించినట్లు చెప్పారు. అనంతరం సంక్షేమ లబ్ధికి సంబంధించి బోర్డును ఆవిష్కరించారు. సమన్వయకర్త దీపిక మాట్లాడుతూ హిందూపురం ప్రజలు చెట్టుపేరు చెప్పి కాయలు అమ్మే నాయకులను నమ్మకూడదని సూచించారు. మహిళల పట్ల ఇసుమంతా గౌరవం లేని వారు మన ప్రజాప్రతినిధి అని చెప్పుకోవడానికి సిగ్గుపడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. అత్తారింటికి వచ్చినట్లు అలా వచ్చి వెళ్లే వారిని నమ్ముకోవడం వద్దన్నారు. సీఎం జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమాల్లో హిందూపురం మున్సిపల్ వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, శివ, ఆసీఫ్, షాజియా, నాగేంద్ర, జె.మల్లికార్జున, గిరి, మల్లికార్జునగౌడ్, పార్వతీ , జేసీఎస్ కన్వీనర్ శివశంకర్‌రెడ్డి, నాయకులు నాగరాజు, మహేష్, బాబు, మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ మహేంద్రరెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

పరిగి: మండలంలోని నరసాపురం గ్రామ సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక సచివాలయంలో సర్పంచ్ సరస్వతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా సంక్షేమ లబ్ధికి సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి ప్రభాకర్, జేసీఎస్ కన్వీనర్ గంగాధర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మారుతీరెడ్డి, చిక్కన్న, ఈఓఆర్డీ శ్రీధర్, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

మడకశిరరూరల్: మండలంలోని హరేసముద్రం గ్రామ సచివాలయం వద్ద సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు సంక్షేమ పథకాల లబ్ధి బోర్డును ప్రదర్శించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కరియన్న, వైస్ ఎంపీపీ మూర్తి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామిరెడ్డి, తాలుకా బూత్ మేనేజర్ సత్యనారాయణరెడ్డి, ఎస్సీసెల్ నాయకులు జమ్మానిపల్లి మూర్తి, లక్ష్మీనారాయణ, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రయాదవ్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.



పరిగి: పి నరసాపురంలో బుక్‌లెట్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం



రొళ్ల మండలం మల్లినమడుగులో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు

రొళ్ల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలను అందిస్తున్నట్లు జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని మల్లినమడుగు పంచాయతీ కేంద్రంలో ఎంపీడీఓ ఆజాద్ అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రత్నమ్మ, సర్పంచ్ శారదమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ నాగేంద్ర, బీజీ సర్పంచ్ సదాశివప్ప, మార్కెట్ యార్డు డైరెక్టర్ శ్రీనివాస్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సంతోష్, సీనియర్ నాయకులు యంజారప్ప, శ్రీనివాస్, తిమ్మారెడ్డి, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల: మండలంలోని కొండాపురంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలసి స్థానిక నాయకులతో కలసి గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి పేద ప్రజల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో సచివాలయ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, సర్పంచ్ భార్త వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం: మండలంలోని మద్దనకుంటలో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్, ఎంపీపీ ఈరన్న వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించడంతో పాటు సచివాలయ పరిధిలో ప్రజలకు చేసిన లబ్ధికి సంబంధించి బోర్డును ఆవిష్కరించారు. సర్పంచ్ గోవిందరాయ, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క , ఎంపీటీసీ హనుమంతరాయ తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి: మండల పరిధిలోని మైదుగోళం గ్రామ సచివాలయ ఆవరణలో సోమవారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ శివన్నతో పాటు నాయకులు రామాంజినప్ప, మహమ్మద్, రవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే తిప్పేస్వామి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకులు అశోక్

మడకశిరరూరల్: మండలంలోని మెళవాయి పంచాయతీలోని యూ రంగాపురం గ్రామానికి చెందిన ఇమామ్‌సాబ్, వెంకటేష్, నాగరాజప్ప, అశ్వర్థప్ప, హనుమంతప్ప, మూర్తితో పాటు 75 కుటుంబాలు సోమవారం టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఆ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పేస్వామి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకులు పోకల అశోక్‌కుమార్ సమక్షంలో వారు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరామని తెలిపారు. గ్రామంలోని ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రంగనాథ్, ఎంపీటీసీ గంగరత్నమ్మ, ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ సరోజమ్మ, రెడ్డి సంఘం నాయకులు బాలకృష్ణారెడ్డి, నాగభూషణరెడ్డి, నరేష్‌రెడ్డి, మల్లారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రయాదవ్, మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, కోఆప్షన్ సభ్యులు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

హరేసముద్రంలో...

మండల పరిధిలోని హరేసముద్రం గ్రామంలో సోమవారం రమేష్, ఆనంద్, గోవిందప్పతో వారి అనుచరులతో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. సర్పంచ్ కరియన్న, వైస్ ఎంపీపీ మూర్తి, మండల కన్వీనర్ రామిరెడ్డి, తాలుకా బూత్ మేనేజర్ సత్యనారాయణరెడ్డి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

సమాజంలో అందరూ సమానులే



సోమందేపల్లి: మాట్లాడుతున్న డీఎస్పీ హుస్సేన్‌పీరా



మడకశిర: ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

పరిగి: సమాజంలో అందరూ సమానమేనని ఎంఈఓ శేషాచలం తెలిపారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పరిగిలోని భవిత కేంద్రంలో సోమవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతిభకు అంగవైకల్యం అడ్డుకాదని, విజ్ఞానంతో ప్రపంచాన్ని జయించవచ్చన్నారు. జెడ్పీ హెచ్ స్కూల్, ఉర్దూ పాఠశాలల హెచ్‌ఎంలు కృపాసత్యరాజు, బాబా ఫక్రోద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

సోమందేపల్లి: విభిన్న ప్రతిభావంతులు అన్ని రంగాల్లో రాణించాలని పెనుకొండ డీఎస్పీ హుస్సేన్ పీరా పిలుపునిచ్చారు. సోమందేపల్లిలోని లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో సోమవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ రాజా రమేష్, ఎస్‌ఐ విజయ్ కుమార్, ఈఓఆర్డీ నాగరాజురావు, ఆర్డీటీ సిబ్బంది, ఆంజనేయస్వామి, విభిన్న ప్రతిభావంతుల సమైక్య సభ్యులు పాల్గొన్నారు. అంతకు ముందు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.

పెనుకొండ రూరల్: అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని కొత్తపేట స్కూల్‌లో నిర్వహించారు. భవిత కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఎంఈఓ చంద్రశేఖర్, ఫిజియోథెరపిస్ట్ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ: మండల కేంద్రం జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో సోమవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని నిర్వహించారు. దాతలు శ్రీకాంత్‌రెడ్డి, వీరేంద్రరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు దుప్పట్లు, సెటర్లు అందించారు. హెచ్‌ఎం గోవిందప్ప, ఎంఈఓ–2 రవిచంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మడకశిర: మడకశిరలో సోమవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. భవిత కేంద్రం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఎంఈఓ నరసింహమూర్తి, ఉపాధ్యాయుడు బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి: స్థానిక ఎంఈఓ కార్యాలయంలో సోమవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంఈఓ నాగరాజు మాట్లాడుతూ సకలాంగులతో సమానంగా దివ్యాంగులను చదివించాలని సూచించారు. ఉపాధ్యాయులు ఈశ్వరమ్మ, ఐఈఆర్‌పీ ఉపాధ్యాయులు నరసమ్మ, హర్షిణి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'స్పందన'

- పెనుకొండ సబ్ కలెక్టర్ కె.కార్తీక్



అర్జీలను స్వీకరిస్తున్న సబ్‌కలెక్టర్ కార్తీక్

అమరాపురం: గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికే మండల కేంద్రంలో డివిజనల్ స్థాయి స్పందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పెనుకొండ సబ్ కలెక్టర్ కె.కార్తీక్ పేర్కొన్నారు. సోమవారం అమరాపురంలోని వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో డివిజనల్, మండల స్థాయి అధికారులతో సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ అర్జీలను సబ్ కలెక్టర్‌కు విన్నవించారు. మొత్తం 64 అర్జీలు వచ్చాయని, అందులోనూ భూ సమస్యలకు సంబంధించిన అర్జీలే ఎక్కువగా ఉన్నాయని సబ్ కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్‌బాబు, ఎంపీడీఓ మునిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలను విజయవంతం చేయండి

అమరాపురం: మండల కేంద్రమైన అమరాపురంలో ఈ నెల 10న నిర్వహించే కెంపేగౌడ , బసమయ్యల జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని కుంచిటి వక్కలిగ సంఘం నాయకులు విశ్వేశ్వర, మంజునాథ, రాఘవేంద్ర, నగేష్ తదితరులు కోరారు. సోమవారం అమరాపురంలోని శిర క్రాస్‌లో ర్యాలీని వారు ప్రారంభించారు. అనంతరం తమ్మడేపల్లి, గౌడనకుంట, నగోనపల్లి, దేవగానపల్లి, వలస, నడలూడం, విరుపసముద్రం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.

ఘనంగా కనకదాస జయంతి



జ్యోతులతో ప్రదక్షణ చేస్తున్న మహిళలు

మడకశిరరూరల్: మండల పరిధిలోని గొడనహళ్లి గ్రామంలో సోమవారం కనకదాస జయంతి వేడుకలను కురుబ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కనకదాస విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. మహిళలు జ్యోతులను సమర్పించారు.

ఆకట్టుకున్న 'పేటతుళ్లి'



ఊరేగింపులో పాల్గొన్న అయ్యప్ప స్వాములు

సోమందేపల్లి: మండల కేంద్రమైన సోమందేపల్లిలో సోమవారం అయ్యప్ప స్వాముల నిర్వహించిన పేట తుళ్లి ఆకట్టుకుంది. అయ్యప్పస్వామి విగ్రహంతో పాటు చిత్ర పటాలను ఊరేగించారు. అనంతరం ప్రత్యేక భజన కార్యక్రమాలు కొనసాగాయి. పెద్ద ఎత్తున అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

హిందూపురం: పట్టణంలోని 1వవార్డులో ఇందిరమ్మకాలనీలో నూతనంగా నిర్మించనున్న వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి హిందూపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు వేణురెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ సోమవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మల్లికార్జునగౌడ్, జయరాముడు, ఆలయ కమిటీ చైర్మన్ రంగప్ప తదితరులు పాల్గొన్నారు. .

లారీ- ఈచర్ ఢీ

అగళి: మండల పరిధిలోని ఇరిగేపల్లి వద్ద సోమవారం లారీ – ఈచర్ ఢీ కొన్న ఘటనలో లారీ, ఈచర్ వాహనాలు దెబ్బతిన్నాయి. శిర నుంచి మడకశిరకు వేళుతున్న ఈచర్‌ను లారీ వెనుక నుంచి ఇరిగేపల్లి హైవే వద్ద ఢీ కొట్టింది.ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు.

గర్భిణికి తీవ్రగాయాలు



గాయపడిన భాగ్యలక్ష్మి

చిలమత్తూరు: మండలంలోని 544ఈ జాతీయ రహదారి తుమ్మలకుంట క్రాస్ వద్ద హిందూపురం వైపు వెళ్తున్న ఆటో బోల్తా పడటంతో అందులో ప్రయాణిస్తున్న నల్లరాళ్లపల్లికి చెందిన 8 నెలల గర్భిణి భాగ్యలక్ష్మికి తీవ్రగాయాలయ్యాయి. భర్తతో కలిసి హిందూపురం వెళుతుండగా ఎదురుగా వచ్చిన గుర్తుతెలియని వాహనాన్ని తప్పించబోయి బోల్తా పడినట్లు తెలుస్తోంది. స్థానికులు 108 ద్వారా గర్భిణిని హిందూపురం ప్రభుత్వాస్పత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండటంతో బెంగళూరుకు తరలించారు.

యూటీఎఫ్ కార్యదర్శిగా నరేష్



రొద్దం: యూటీఎఫ్ పెనుకొండ డివిజన్ కార్యదర్శిగా రొద్దం మండలం కంచిసముద్రంలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు సీజీ నరేష్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ మేరకు ఉత్తర్వులు విడుదలైనట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రుచికరమైన భోజనాన్ని వడ్డించాలి

రొళ్ల: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జగనన్న గోరుముద్ద పథకం ద్వారా రుచికరమైన భోజనాన్ని వడ్డించాలని ఎంఈఓ–2 శ్రీధర్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని దొడ్డేరి, జీబీ హళ్లి ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ఆయా పాఠశాలల్లో రికార్డులు తనిఖీ చేసి విద్యార్థుల హాజరు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ పిల్లల చదువు పట్ల ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలన్నారు.

కార్తీక సందడి



హిందూపురం: త్యాగరాజనగర్ ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

ఘంటసాలకు ఘన నివాళి

హిందూపురం టౌన్: గాన గంధర్వుడు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఘంటసాల అభిమానులు, కళాకారుల ఆధ్వర్యంలో స్థానిక ఇందిరాపార్కులోని ఘంటసాల విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తి, దేశభక్తి, జానపద, సినీ పాటలను వేల సంఖ్యలో పాడి సంగీత ప్రపంచానికే తలమానికంగా నిలిచారన్నారు. తెలుగు పదాలకు ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు తీసుకుని వచ్చి ఆదర్శనీయుడిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ గంగప్ప, జేవీవీ అధ్యక్షుడు రామకృష్ణ, సిద్దయ్య, ఆంజనేయులు, చలపతి, రాజు, అంజినేయులు, శ్రీనివాసులు, రిటైర్డ్ ఏఎస్‌ఐ నారాయణ, నాగరాజు, మల్లికార్జున, అడ్వకేట్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

నేడు 'వై ఏపీ నీడ్స్ జగన్'

రొళ్ల: మండల పరిధిలోని రత్నగిరి సచివాలయ ఆవరణలో మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ నాగేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తిప్పేస్వామి పాల్గొంటారన్నారు. జెడ్పీటీసీతో పాటు అన్ని పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులతో పాటు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
హిందూపురం డివిజన్
9912220723, 9705346587
9010200238, 9912220726